# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 1 | మార్చి | 2025 | పేజీలు: 4


ఆయుధాలను,అజ్ఞాతాన్ని వీడండి

## జనజీవన స్రవంతిలో కలవండి

పోరు వద్దు, ఊరు ముద్దు మావోయిస్టులకు కామారెడ్డి జిల్లా ఎస్పీ పిలుపు



4

# ఇంటర్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 28. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు పోలీసు ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్ధవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్మీడియట్ ..మిగతా 2లో





2

లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా

# హార్డ్ వర్క్ చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



రైతులకు జైపాల్ రెడ్డి అందించిన సేవలు

# మరువలేనివి

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి): ప్రాథమిక సహకార రంగంలో అలుపెరగని సేవలందించిన సొసైటీ సీఈవో జైపాల్ రెడ్డి సహకార సంఘానికి చేసిన సేవలు అభినందనీయమని పలువురు వక్తలు రాజకీయ ప్రముఖులు రైతులు ప్రశంసించారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా ఫంక్షన్ హాల్‌లో పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

# ఇంటర్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని,మాల్ ప్రాక్టీస్ కు తా వివ్వకుండ నిర్వహించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మెడికల్ టీమ్ ఏర్పాటుచేయాలని, ఇతర బయటి వ్యక్తులు లోనికి రాకుండా పరిశీలించాలని, ఇన్విజిలేటర్ గా ఇతర మండలాల టీచర్లను నియమించాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ లో బస్ పాసు ఏ రూట్లలో ఉన్ననూ, తన ఇంటి నుండి పరీక్ష కేంద్రానికి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు గ్రామీణ ప్రాంతంలో.13,744, పట్టణ ప్రాంతంలో 20,394 ఉన్నాయని తెలిపారు. ఆయా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్యాన్ని ఎంచుకుని

# ఆ దిశగా హార్డ్ వర్క్ చేయాలి





## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 28. శుక్రవారం రాత్రి భిక్కనూరు ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. తెలుత కలెక్టర్ కు ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. పదవతరగతి విద్యార్థులను మాథ్స్ లో లెక్కలను బోర్డు పై చేయించి సంతృప్తి చెందారు. హార్డ్ వర్క్ చేయాలని, ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించాలని అన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి లక్ష్యాన్ని ఎంచుకోవాలని, కష్టపడి ఇష్టపడి చదవాలని అన్నారు. భవిష్యత్తులో ఏమవుతారని ఇంటర్ బైపిసి విద్యార్థులను అడిగారు. కార్డియాలజీ, న్యూరోలాజీ, దర్మిటాలోజీ, వంటి వైద్య వృత్తి చేపడతామని విద్యార్థులు తెలిపారు. ఎంపీసీ విద్యార్థులు కంప్యూటర్ వంటి వృత్తిలో ఎదగాలని తెలిపారు. విద్యార్థులు చిరు ప్రాయం నుండే కష్టపడే తత్వం ఉండాలని తెలిపారు. ఐఐటి, జేఈఈ లకు ప్రిపేర్ కావాలని, అవసరమైన మెటీరియల్ సమకూర్చుతామని తెలిపారు. అనంతరం పలు తరగతుల విద్యార్థులతో కలిశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ రఘు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు జైపాల్ రెడ్డి

# అందించిన సేవలు మరువలేనివి

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ సహకార రంగంలో అంకితభావంతో పనిచేసిన జైపాల్ రెడ్డి ప్రతి ఒక్కరిని గౌరవ మర్యాదలతో పలకరించే వారిని, రైతులు ఎక్కడ ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో రైతుల శ్రేయస్సు కోసం అంకిత భావంతో తో విధులను నిర్వహించి అందరి మన్ననలు పొందడం నిజంగా అభినందనీయమని అన్నారు.సీఈఓ జైపాల్ రెడ్డి తాండూర్ సొసైటీలో రైతులతో మమేకమై మంచి సేవలు అందించారని ఆది నుంచి వివాదరహితుడుగా పనిచేసిన జైపాల్ రెడ్డి తన శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి సీఈవో జైపాల్ రెడ్డి దంపతులకు వారి కుటుంబ చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి,పలువురు రాజకీయ పార్టీల నాయకులు సొసైటీ సిబ్బంది,కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ పాఠశాలలో

# సైన్స్ డే

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 28 పిట్లం మండలం రాంపూర్(కలన్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా 9వ తరగతి విద్యార్థినిలు గాయత్రి,వైష్ణవి సైన్స్ యొక్క విశిష్టతను తెలుపుతూ బోర్డు పై చిత్రాన్ని గీశారు.పాఠశాల విద్యార్థులకు తరగతి సైన్స్ ఉపాధ్యాయులు స్వరూప,విఠల్,శ్రీలత అభినందించారు.ఈ కార్యక్రమంలో పిటి మల్లేష్,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## శ్రీ వాసవి హైస్కూల్లో

# విద్యార్థుల సైన్స్ డే

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 28 మద్నూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి హై స్కూల్ విద్యాలయంలో సైన్స్ డే సందర్భంగా శ్రీ వాసవి హైస్కూల్ విద్యార్థులు ఘనంగా సైన్స్ డే నిర్వహించడం జరిగింది. పాఠశాలలో 150 కి పైగా వివిధ రకాల ప్రయోగ ప్రదర్శనలను విద్యార్థులు వారి సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ ఉమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు సర్ %జ.ఎ% రామన్, అబ్దుల్ కలాం సార్ లాగా ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉన్నత ఆశయాలను పూర్తిచేయాలన్నారు. ఇంకా విద్యార్థులకు సైన్స్ పైన ఎక్కువ అభిరుచి ఏర్పరుచుకోవాలి. మంచి డాక్టర్లు, సైంటిస్టులు తయారై దేశానికి ఉపయోగపడే విధంగా తయారవాలని తెలియ జేశారు. సైన్స్ డేలో బాగంగా పాఠశాల సెక్రెటరీ ఉమాకాంత్ , డైరెక్టర్ శశికాంత్ ప్రిన్సిపల్ వినోద్ సైన్స్ టీచర్స్ స్నేహా మేమ్, యాదవ్, పండరి ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు పాల్గొనడం జరిగింది.



## టీచర్స్ కాలనీలో అన్న ప్రసాదం

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 28 మద్నూర్ మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ టీచర్స్ కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అభిషేకం పూజలు నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు గ్రామస్తులు కాలనీవాసులు భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గంగారాం,రామారావు,రచ్చవర్ పెంటేష్, రచ్చవార్ కుశల్,కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఇసుక లారీని పట్టుకొని కేసు నమోదు చేసిన మాచారెడ్డి పోలీసులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (పాల్వంచ) ఫిబ్రవరి 28. పాల్వంచ మర్రి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సిబ్బందితో కలిసి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28.** ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని, పనులు మంజూరై ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం అధికారులతో కలిసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, సమగ్ర కుటుంబ సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., త్రాగునీటి సౌకర్యాలు, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఒ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, కనీసం రోజుకి ప్రతీ గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలు పనిచేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటివరకు పనులు మంజోరై పనులు ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, మంజూరైన పనులు ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోగా పనులు పూర్తిచేయని వాటిని కూడా కన్వర్ట్ చేసి సి సి రోడ్లు నిర్మించాలనీ సూచించారు.

సమగ్ర కుటుంబ సర్వే ఈ రోజు వరకు వచ్చిన వాటిని ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా పెండింగులో నున్న ఏరియార్స్, రెగ్యులర్ పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కేంద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళి కలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దినపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు రిజాయిండర్ జారాచేయాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రైవేటు అద్దె బోరుబావులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను త్రాగునీటి సరఫరాకు అత్యవసర పరిస్థితులలో వినియోగించు కోవాలని తెలిపారు. ఓపెన్ బావుల్లో కోరినేషన్ చేయించాలని తెలిపారు. బోరుబావులు మరమ్మతులు చేయడానికి ఒక ఫిట్టర్ ను గ్రామ పంచాయతీ నిధులతో ఎంగేజ్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్ధిదారుల జాబితాలను ఎంపీడీఓ లు పరిశీలించి పంపించాలని తెలిపారు. ప్రతీ మండలంలో డెమోయిన్స్ట్రేషన్ క్రింద ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటిని త్వరగా నిర్మించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్ ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, సిపిఓ రాజారాం, మున్సిపల్ కమీషనర్ లు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఒ లు, తదితరులు పాల్గొన్నారు.





## బిచ్కుందలో హోరాహోరీగా కుస్తీ పోటీలు

**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి (బిచ్కుంద) ఫిబ్రవరి 28.** బిచ్కుంద గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. కుస్తీ పోటీలో బిచ్కుంద, మద్నూర్ పిట్లం, మహారాష్ట్ర, కర్ణాటక, ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు తలపడ్డారు. మల్లయోధుల మధ్య కుస్తీ పోటీలు ఉత్కంఠగా సాగాయి. చివరి కుస్తీలో తలపడిన వారు హోరాహోరీగా పోరాడి విజయం సాధించి 2500 రూపాయల నగదు బహుమతిని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో బండయ్యప్ప మఠ సంస్థాన్ పీఠాధిపతి సోమయ్య అప్ప స్వామి మరియు వివిధ గ్రామస్తుల ప్రజలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

### పడిగల రాజేశ్వరరావు

**రామారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** చాకలి బాలరాజ్ కుటుంబాన్ని పరామర్శించిన సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర్ రావు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో చాకలి బాలరాజ్, తండ్రి మల్లయ్య అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. పై విషయం తెలుసుకున్న పడిగెల రాజేశ్వర్ రావు బాలరాజు కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కలిపించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కలాలి సాయ గౌడ్, మాజీ ఎంపీపీ హన్మోల్ల రాజయ్య, లింగం,చాకలి రాజయ్య, ధర్మారావుపేట సురేష్ తదితరులు ఉన్నారు.



## తోపుడు బండ్ల వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించవద్దు

**భీంగల్ ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి** భీంగల్ బస్టాండ్ లో తోపుడు బండ్ల మీద పండ్లు, కూరగాయలు విక్రయించే వ్యాపారులతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి అన్నారు. శుక్రవారం ఎస్సై మహేష్ తో కలిసి సర్వసమాజ్ కమిటీ హాల్ లో తోపుడు బండ్ల వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. బస్టాండ్ లో పండ్ల వ్యాపారులతో ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని వచ్చిన పిర్యాదుల మేరకు ప్రధాన వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య ను వివరించారు. కొందరు పండ్లు విక్రయించే వారు మహిళలతో అసభ్యకరంగా వ్యవహారిస్తున్నట్టు ద్రుష్టికి వచ్చిందని, అలాంటి వ్యాపారులు తీరు మార్చుకోవాలని సూచించారు. తోపుడు బండ్ల కొరకు సర్వసమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తామని సూచించారు. పండ్లు విక్రయించే తోపుడు బండ్ల ను ఒకే చోట ఉంచేందుకు ఏర్పాటు చేస్తామని, అందుకు వ్యాపారులు సైతం సహకరించాలని సూచించారు. రంజాన్ మాసం ఉన్నందున నెల రోజుల వరకు అవకాశం ఇవ్వాలని పండ్ల వ్యాపారులు కమిటీ ని కోరారు. వ్యాపారుల వినతి మేరకు నెల పాటు అవకాశం కల్పించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని కమిటీ సభ్యులు సూచించారు. నెల వరకు అవకాశం ఇచ్చినప్పటికి ట్రాఫిక్ అంతరాయం కల్పించకుండా వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో కమిటీ సభ్యులు, పండ్ల వ్యాపారులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామ పంచాయితీ తనిఖీ






**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 28** పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం మరియు పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం,నర్సరీ,కంపోస్టు షెడ్డు, గ్రామంలోని మంచినీటి మోటార్ ను పరిశీలించిన పిట్లం మండల ఇన్చార్జి ఎంపిఓ,గ్రామ స్పెషల్ ఆఫీసర్ రాము.అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ....గ్రామంలోని ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చూడాలని,మిషన్ భగీరథ నీటిని అన్ని ట్యాంకులలో నింపే విధంగా చూడాలని గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా అరికట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్,గ్రామపంచాయతీ కారోబార్ కృష్ణ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కరాటేలో సత్తా చాటిన రాంపూర్(కలన్) పాఠశాల విద్యార్థులు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 28** సంగారెడ్డిలో ఫిబ్రవరి 26వ తేదీన ఆదివారం వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ ఓపెన్ నేషనల్ కుంగ్ఫు కరాటే పోటీలలో పిట్లం మండలం రాంపూర్(కలన్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు 3 గోల్డ్ మెడల్స్,3 సిల్వర్ మెడల్స్ సాధించారు.కుంగ్ఫు మాస్టర్ శివప్రసాద్ పాఠశాల విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు శ్రీలతతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులను అభినందించారు.విద్యార్థులకు శుక్రవారం సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విట్టల్,అధ్యాపక బృందం సాయిబాబు,సయ్యద్ నబీ,బుజ్జయ్య, స్వరూప, రాజు, శివనాగేశ్వరరావు,నీలిమ,పిటి మల్లేష్,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌పై కేసు నమోదు



**కామారెడ్డి ప్రజాజ్యోతి (పాల్వంచ) ప్రతినిధి ఫిబ్రవరి 28.** శుక్రవారం పాల్వంచ వాగు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ని పట్టుకుని పీఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఇట్టి ట్రాక్టర్ ఓనర్ అయిన ఈదర్ ప్రశాంత్ మంతందేవన్పల్లి గ్రామస్తుడు పైన కేసు నమోదు చేయడం జరిగింది.

## కందకుర్తి గోదావరి నది పరివాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ సాయన్న




**రెంజల్,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని కందకుర్తి గోదావరి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెంజల్ ఎస్ఐ సాయన్న ఒక ప్రకటనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్చి 1వ తేదీన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువన మంజీరా నదిలోకి నీటిని వదులుతున్నారు కాబట్టి గ్రామస్తులు,రైతులు, పశువుల కాపరులు, భక్తులు, ఈ నది పరివాహక ప్రాంతాలకు వెళ్ళకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడండి

# జనజీవన ప్రవంతిలో కలవండి

### పోరు వద్దు, ఊరు ముద్దు

### మావోయిస్టులకు కామారెడ్డి జిల్లా ఎస్పీ పిలుపు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 28.** కామారెడ్డి జిల్లా ఎస్పి సింధు శర్మ, ఎదుట నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన అజ్ఞాతం లో వున్న ఇద్దరు సభ్యులు లొంగి పోయారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవలని, లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తామన్నరు. శుక్రవారం అనగా 28.02.2025 తేదీన నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని ఈ ఇరువురి మావోయిస్టులు కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో లొంగిపోయారన్నారు.

లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములను తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాది కొత్తగూడెం జిల్లా,చెర్ల గ్రామం, గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ , వయస్సు : 36 సం.లు, కులం : ఎస్టి ( నాయక్ పోడ్), ( యూజీ కెడర్, టెక్నికల్ టీం మెంబర్) ఇతను 2022 సంవత్సరంలో హిడ్మా నాయకత్వంలోని సిపిఐ మావోయిస్టు పి ఎల్ జి ఏ 1, మొదటి బెటాలియన్ లో పార్టీ మెంబర్ గా చేరారు. పార్టీ లో కావలసిన వస్తువులను సరపరా చేసేవాడు. ఇలా రెండు సంవత్సరాలు సిపిఐ మావోయిస్టు పార్టీలో సప్లై టీం మెంబర్ గా పనిచేసాడు. 2024 ఇతడిని టెక్నికల్ టీం మెంబర్ గా తీసుకున్నారు. అ తరువాత నుండి ఇతను అజ్ఞాతము లోకి వెళ్ళి బెటాలియన్ లో టెక్నికల్ టీం మెంబర్ గా కొనసాగాడన్నారు. ఈ క్రింద తెలిపిన ఎన్కౌంటర్ లలో , మొదటగా సీఆర్పీఎఫ్ క్యాంప్ పై దాడిలో పాల్గొన్నాడు. వాటి వివరములు జూన్ - 2024 లో పుసుగుప్ప సీఆర్పీఎఫ్ క్యాంప్ పై దాడి చేసి ఆయుదాలు ఎత్తుకెళ్లాలని ప్రయత్నించినారు.

రెండవసారి,గుమ్మిగూడ ఫైరింగ్(జులై - 2024) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో ఇద్దరు మావోయిస్టులు చనిపోవడం జరిగింది. మూడవసారి, గుండ్రాజ్ గూడెం ఫైరింగ్ (సెప్టెంబర్-2024) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో అందరూ తప్పించు కున్నారు. నాలుగవసారి, పాలగూడ ఫైరింగ్(డిసెంబర్-2024) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో (3 ) ముగ్గురు మావోయిస్టులు చనిపోవడం జరిగిందన్నారు. ఐదవ సారి తంబెల్ బట్టి ఫైరింగ్ - జనవరి - 2025 పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో (8) మంది మావోయిస్టులు చనిపోవడం జరిగింది. ఆరోసారి, తుమరెల్ ఫైరింగ్ (జనవరి - 2025) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో (1) ఒక మావోయిస్టు చనిపోవడం జరిగింది. ఏడవ సారి, మల్లంపే%శీ%ట ఫైరింగ్ (జనవరి - 2025) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో అందరూ తప్పించు కున్నారు. ఎనిమిదవ సారి పెద్ద ఉట్లపల్లి ఫైరింగ్ (ఫిబ్రవరి - 2025) పోలీసులకు మావోయిస్టులకు మద్య ఎదురు కాల్పులు జరగగా అందరూ తప్పించు కున్నారు.



రెండవ మావోయిస్టు అయిన చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన బీజాపూర్ జిల్లా, ఉసురు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద ఎట్లపల్లి గ్రామానికి చెందిన సోడి బాలకృష్ణ తండ్రి వీరయ్య, వయస్సు: 23 సంవత్సరాలు, కులం : డోర్ల కోయ, ఇతను 2018 సంవత్సరంలో చర్ల ఏరియా కమిటీ మలేషియా మెంబర్ గా అరుణ్ డివిసి ఆధ్వర్యంలో చేరడం జరిగిందన్నారు. 2019 సంవత్సరంలో చర్ల ఏరియా కమిటీ పార్టీ మెంబర్గా శారదా ఏసిఎస్ ఆధ్వర్యంలో పనిచేయడం జరిగిందన్నారు. 2022 - 23 లో మణుగు ఏరియా కమిటీ ఏసీఎస్ మంగుతు గార్డుగా పనిచేయడం జరిగిందన్నారు. తర్వాత నుండి ఇప్పుడు లొంగిపోయేంతవరకు చర్ల కమిటీ ఏసీ మెంబర్ గా పని చేసినాడు. సోడి బాలకృష్ణ ఈ క్రింద తెలిపిన పోలీసులపై కాల్పులలో, సీఆర్పీఎఫ్ క్యాంప్ పై దాడిలో పాల్గొన్నాడు. వాటి వివరములు

1. కొండపల్లి ఫైరింగ్ (ఫిబ్రవరి-2019) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో అందరూ తప్పించు కున్నారు.

2. రెంగావ్ ఫైరింగ్(2020) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో (9 ) మంది మావోయిస్టులు చనిపోవడం జరిగింది.

3. కర్రిగుట్ట ఫైరింగ్(2021) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో (10) మంది మావోయిస్టులు చనిపోవడం జరిగింది.

4. కొండపల్లి ఫైరింగ్ (2022) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో అందరూ తప్పించు కున్నారు. 5. పూజారి కాంకే ఫైరింగ్(2022) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో ముగ్గురు మావోయిస్టులు చనిపోవడం జరిగింది.

6. పాలగూడ ఫైరింగ్(2023) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో (2) ఇద్దరు మావోయిస్టులు చనిపోవడం జరిగింది.

7. కర్రిగుట్ట ఫైరింగ్(2023) పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో (1) ఒక మావోయిస్టు చనిపోవడం జరిగింది. 8. 2024 లో ధర్మారం సీఆర్పీఎఫ్ క్యాంప్ పై దాడి చేసి ఆయుదాలు ఎత్తుకెళ్లాలని ప్రయత్నించినారు. ఇందులో (3) ముగ్గురు మావోయిస్టులు చనిపోవడం జరిగింది. నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సిద్ధాంతల పట్ల ఆకర్షితులై పార్టీ లో చేరిన ఈ ఇరువురు సబ్యులు పార్టీ లో జరుగుతున్న అర్థం లేని హింస, సిద్ధాంతలెమీ మొదలగు సంఘటనలను చూసిన తర్వాత వారికి పార్టీ పై ఉన్న భ్రమలు తొలిగిపోయి వాస్తవాన్ని గ్రహించినారు. సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రజలకు దూరం అయి, పతనము అంచున ఉన్నది అని, ఛత్తీస్ గఢ్ లో జరుగచున్న సంఘటనలను బట్టి అర్థం చేసుకున్నారు. ఈ దశలో పార్టీ లో కొనసాగడం సరైనది కాదని గ్రహించి పోలీసు వారి ఎదుట లొంగిపోవటానికి వచ్చారు. ఛత్తీస్ గఢ్ లో చాలా మంది మావోయిస్టు లు, మిలీషియ సబ్యులు, సానుభూతి పరులు పార్టీ ని వదిలేసి వేరే ప్రాంతానికి వెళ్ళి పోతున్నారు అని వీరి ద్వారా తెలిసిందన్నారు. కామారెడ్డి జిల్లా - అజ్ఞాత, ( అండర్ గ్రౌండ్ ) మావోయిస్టుల వివరాలను ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. కామారెడ్డి జిల్లా నుండి 5 గురు మావోయిస్ట్ లు అజ్ఞాతములో ఉన్నారు. వారి వివరములు.

1 కామారెడ్డి జిల్లాలోని సదాశివ నగర్ మండలం ఇస్రోజివాడు గ్రామానికి చెందిన లోకేటి చందర్ రావు అలియాస్ పడకాల స్వామి అలియాస్ ప్రభాకర్ తండ్రి రాంచందర్, 57, సంవత్సరాలు, అరే (బీసీ),

2 మాచారెడ్డి మండలం ఆరేపల్లి గ్రామం నికి చెందిన ఎర్రగొల్ల రవి అలియాస్ దినేష్, తండ్రి రామయ్య కుమారుడు, 45 సంవత్సరాలు, గొల్ల (బీసీ),

3 సదాశివ నగర్ మండలం ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకేటి రమేష్, తండ్రి లోకేటి చందర్ రావు అలియాస్ స్వామి,

4 సదాశివ నగర్ మండలం ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకేటి లావణ్య అలియాస్ శాంతి, తండ్రి లోకేటి చందర్ రావు అలియాస్ స్వామి,

5 ఎల్లారెడ్డి మండలం అడ్లూరు వి గ్రామానికి చెందిన లింబయ్యగారి వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి ఈ ఐదుగురు అజ్ఞాతంలో ఉన్నారన్నారు.

కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున, అజ్ఞాతమంలో ఉన్న మావోయిస్ట్ లను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్ట్ లు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము అని పేర్కొన్నారు. సిపిఐ మావోయిస్ట్ పార్టీ సిద్ధాంత లేమి తో , ఇతర అనేక కారణాలతో, పూర్తిగా బలహీన పడినది. అజ్ఞాత మావోయిస్ట్ లు వారి ఊర్లకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన, అజ్ఞాత మావోయిస్ట్ ల ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు ఇవ్వబడుతాయి, వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి తోడ్పాటును అందిస్తోందన్నారు. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి కామారెడ్డి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తాము అని పేర్కొన్నారు.